
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి..

ప్రకాశం బాపట్ల

సోమవారం 3 నవంబరు 2025

పేజీలు 8

ఒంగోలులోని ట్రంకు రోడ్డు

### వ్యాపారుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే దామచర్ల నిర్ణయం

### ఒఎంసి కౌన్సిల్ ముందుకు మరోసారి ట్రంకు రోడ్డు విస్తరణ అంశం

### నేడు నగరపాలకసంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం

# 80 అడుగులకు విస్తరణ

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని ట్రంకు రోడ్డు విస్తరణ అంశం తుది దశకు చేరింది. జిఐఎస్ మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగులు విస్తరించాలని గతంలో నిర్ణయించారు. అయితే అంత పెద్ద మొత్తంగా రోడ్డును విస్తరిస్తే తాము చాలా వరకు నష్టపోతామని అక్కడి నివాసితులు, వ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌కు విన్నవించారు. వ్యాపారులతో అనేకసార్లు సంప్రదింపులు, చర్చలు జరిపిన వ్యాపారులు వారి ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. వ్యాపారుల ఆవేదనను విన్న ఎమ్మెల్యే దామచర్ల ట్రంకురోడ్డును ఫేజ్-1లో 80 అడుగులుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈమేరకు కార్పొరేషన్ పాలకవర్గానికి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ట్రంకు రోడ్డును 80 అడుగులుగా విస్తరించి, రోడ్డు డవలప్ మెంట్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలని, రోడ్డువిస్తరణ వల్ల నష్టపోయే ఇళ్ల యజమానులకు 1:4 నిష్పత్తిలో టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఈమేరకు సోమవారం జరగనున్న ఒంగోలు నగరపాలక సంస్థ అత్యవసర కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ఆమోదం కోసం అజెండాలో ఈఅంశాన్ని చేర్చారు. నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాల నుంచి నగర ప్రజలను విముక్తి చేసేందుకు నగరంలో పలు రోడ్లు, జంక్షన్లు విస్తరించాలని స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు సంకల్పించారు. అందులో భాగంగా కోర్టు సెంటర్ రోడ్డు ను సివిఎన్ క్లబ్ సెంటర్ నుంచి జయరాం థియోటర్ సెంటర్ వరకు విస్తరించే పనులు శరవేగంగా జరుగుతున్నాయి. లాయర్‌పేట సాయిబాబా గుడి సర్కిల్ నుంచి మంగమూరు రోడ్డు బైసాప్‌కు వెళ్లే రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. ఇంకా

మిగతా 6లో





# విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటా

### అర్హులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం

### విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం కార్తీక వన సమారాధనలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వబ్రాహ్మణులకు అన్ని విధాలా అండగా ఉంటానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలు దక్షిణ బైపాస్ రోడ్డులోని కాఫీ బార్ వెనకాల విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం 31వ కార్తీక వన సమారాధన మహోత్సవానికి దామచ్ల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఆ రోజుల్లో కళ్యాణ మండపానికి ఇచ్చిన స్థలం రూ. 50 లక్షలు అయిందని, ఇప్పుడు అది కోట్ల రూపాయల పలుకు తుందని అన్నారు. కళ్యాణం మండపానికి రావటానికి సిమెంట్ రోడ్డు వేపిస్తామని అలాగే మండపానికి కిటికీలు మౌలిక సదుపాయాలు చేపిస్తామని అన్నారు. విశ్వబ్రాహ్మణల అందరూ కలిసిమెలిసి ఉండాలని అందరూ ఒకేతాటిపైకి రావాలని కలిసి ఉంటేనే ఏ పనైనా త్వరగా చేసుకోవచ్చు అని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలకు సంబంధించి లిస్ట్ తయారు చేసి ఇచ్చినట్లు అయితే రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు అందరికీ వచ్చేలా చూస్తారని హామీ ఇచ్చారు. దానితో పాటు మీకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురండి మేము దాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణులు అంటే మాకు మొదటి నుంచి గౌరవం ఎప్పుడు

మిగతా 6లో

# సిఎంఎస్-03 విజయవంతంపై ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు

పర్చూరు, మేజర్‌న్యూస్: భారత అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టాన్ని సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందనలు తెలిపారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుండి బాహుబలి రాకెట్ ఎల్విఎం3-వీ5 ద్వారా సిఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహం విజయవంతంగా ప్రయోగించడం దేశానికే గర్వకారణం అన్నారు. సిఎంఎస్-03 ప్రయోగంతో భారత్ విజ్ఞానశాస్త్రంలో మరో కొత్త శకంలోకి దూసుకెళ్లిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 4,410 కిలోల భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన ప్రతిభకు దేశం సెల్యూట్ చేస్తోందన్నారు. అంతరిక్ష శక్తిగా భారత్ స్థాయిని నిలబెట్టిన శాస్త్రవేత్తలు నిజమైన దేశ రత్నాలుఅని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు నాయకత్వంలో దేశ అంతరిక్ష రంగం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే విధంగా ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. పరిశోధన, అభివృద్ధికి చేపట్టిన ప్రోత్సాహక చర్యలు ఇప్పుడు ఫలితాలు ఇస్తున్నాయని తెలియజేశారు.



# వైసిపిని వీడి టిడిపిలో చేరిక

### కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లపాలెం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు పార్టీని వీడి టిడిపిలో చేరారు. గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద బోట్లపాలెం గ్రామానికి చెందిన కొర్రపాటి సుబ్బులు, కొర్రపాటి యేసేబు, ఏలూరి పెరయ్య మూడు కుటుంబాలు వైసిపిని వీడి దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టిడిపి లో చేరారు. డాక్టర్ లక్ష్మీ వారికి టిడిపి కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో బోట్లపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు పూచ్చ అచిరెడ్డి, టిడిపి నాయకులు కల్లూరి సుబ్బు, ఉల్లి ఆంజనేయులు, గోలపాటి తిమోతి, గోలపాటి శాంసన్, గంధం విశ్వాసం, గంధం చిన్న యేసు, మంద పుల్లయ్య గోలపాటి అమాను, మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు. బోట్లపాలెం గ్రామానికి చెందిన ఆలూరి పెరయ్య 1,38,000లు, గల్లెపూగు యోహాను 41 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డాక్టర్ లక్ష్మి అందజేశారు.



# ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి మహోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణ కాకాని పాలెంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయంలో దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి 417 జయంతి మహోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్వామివారికి ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ. గణపతి పూజ. కంకణాధారణ స్వామివారికి అభిషేకం. అఖండ జ్యోతి ప్రజ్వలన. మహా నివేదన మంత్ర పుష్పము కార్యక్రమం మరియు సకల జనులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు వేద పండితులు కుందుర్తి హనుమచారి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. స్వామి వారికి జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు పొన్నపల్లి బ్రహ్మానందం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నుపల్లి శ్రీనివాసచారి, జాగర్లమూడి శ్రీనివాసరావు, మిద్దెబోయిన ఆంజనేయరాజు నిర్వహణలో కాకాని పాలెం మహిళా బృందం వారిచే స్వామివారి భజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. భారీ స్థాయిలో భక్తులు హాజరైనారు. భక్తులకు పులిహోర. పెరుగు అన్నము. స్వామివారి పొంగలి పంపిణీ చేయడం అయినది. జరిగిన పూజా కార్యక్రమంలో అద్దంకి పట్టణ టిడిపి పార్టీ క్లస్టర్ ఇంచార్జి కాకాని అశోక్, పట్టణ యువజన సంఘం అధ్యక్షులు వడ్లవల్లి పూర్ణచంద్రరావు, కేంద్ర టెలికం బోర్డు మెంబర్ ఉండవల్లి కృష్ణారావు. కేంద్ర హిందీ ప్రచార మండలి మెంబర్ కనపర్తి రమ్యకృష్ణ, సింగర కొండ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కొండముది గోపి వెంకటనారాయణమ్మ, పాల్గొన్నారు. వీరి తోపాటు అనంత వెంకట సుబ్బారావు. చెన్ను పల్లి కోటిలింగాచారి, చింతలపూడి వీరయ్య, ఏలూరు వీర బ్రహ్మచారి, ఆళ్లగడ్డ వీర సుందరా చారి, కొండముది రమేష్, ముత్తులూరు హరిబాబు, మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు కొండ్రగుట్ట శ్రీనివాస్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మత్స్యకార జనాభా గణన సర్వే శిక్షణ

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ఈనెల మూడవ తేదీ నుండి డిసెంబర్ 18వ తేదీ పాల్గొన్నార సంవత్సరం ఎం సి ఎఫ్ సముద్రపు దేశవ్యాప్తంగా జరిగే మత్స్యకార జనాభా గణన సర్వేలో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నం తుఫాన్ షెల్టర్ భవనంలో యానిమేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం ఎఫ్ ఆర్ ఐ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పుహావాండి పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగే మత్స్యకార జనాభా గణన కార్యక్రమంలో ఆయా గ్రామ మత్స్యకార పెద్దలు, నాయకులు, బాధ్యత వహించి భాగస్వాములు కావాలని మరియు మత్స్యకార డేటా నమోదుకు వాలంటీర్లకు సహకరించాలని ఫిష్ ఖాన్ మరియు స్టేట్ డైరెక్టర్ పి .నాగబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం ఎఫ్ ఆర్ ఐ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ పుహలాంది, టెక్నికల్ ఆఫీసర్ సుధాకర్, మరియు ఎస్ వి. సుబ్బారావు, ఉమ్మడి గుంటూరు జిల్లా పల్లవసేన సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం ,శివ నాగరాజు ,మత్స్యకారులు పాల్గొన్నారు.




## బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా జయరామకృష్ణ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా బొర్రా జయరామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆదివారం రేపల్లె బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండముది బంగారుబాబు అధ్యక్షతనలో జయరామకృష్ణ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జయరామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి బాధ్యత నాపై ఉంచి పదవి ఇచ్చినందుకు పార్టీకి నా సేవలు అందిస్తానని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బిజెపి నాయకులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ మరియు బాపట్ల జిల్లా జీ ఎస్ లు కాకర్ల వెంకటేశ్వర్లరావు, కొంట్రా రామకృష్ణ, కోటేశ్వరరావు, బిజెపి నగరం మండల పార్టీ అధ్యక్షులు జుజ్జవరపు సురేష్, రాంపల్లి జగన్నాథం శాస్త్రి, మోపిదేవి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కులమతాలకు అతీతంగా వాసవి క్లబ్,వాసవి క్వీన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉండడం అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ పులికొండ శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటవస్తువులు, పేద విద్యార్థులకు 13000 ఆర్థిక సాయం,పేదలకు బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ, మొక్కలు నాటి తుపాను బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బొలిశెట్టి బాపారావు,ఆకుల మురళీకృష్ణ, అకి నాగ మురళీధర్ రావు,శ్రీదేవి,కర్లపాలెం క్లబ్ అనూష ,శ్వేతా,తునుగుంట్ల వెంకట సుబ్బారావు, పరమేశ్వరి,వసుంధర, కూనం లక్ష్మయ్య,కోడూరి చంద్ర,విజయకుమార్,గుప్తా పాల్గొన్నారు.

## సముద్ర స్నానాలకు ప్రజలు రావద్దు: డిఎస్పీ



రేపల్లె మేజర్‌న్యూస్: ఇటీవల వచ్చిన తుఫాన్ ప్రభావితం వలన సముద్రం కోతకు గురైనదని సబ్ డివిజన్ ప్రాంత దూర ప్రాంత ప్రజలు కార్తీకమాసం సముద్రస్నాలకు అనుమతించడం లేదని డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తీరప్రాంతం నందు సముద్రం ప్రమాదకరముగా ఉన్నది. అందువలన కార్తీకమాసం సముద్ర స్నాలకు అనుమతించబడటం లేదని ఆయన తెలిపారు. కావునా ప్రజలు ఎవరూ నిజాంపట్నం, దిండి- పరిశావారిపాలెం, నక్షత్రనగర్ బీచ్ ల వద్దకు రావొద్దని పోలీస్ శాఖ తరపున డిఎస్పి తెలిపారు.

## తప్పిపోయిన బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగింత



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు బాలురు కనిపించకపోవడంపై కేసు నమోదైంది. నవంబర్ 1 ఉదయం ప్రభుత్వ సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహం-1 నుండి 10వ తరగతి విద్యార్థులు గార్లిగ్ల ధనుష్ (15), పొతురెడ్డి సుబ్బారెడ్డి (15) పాఠశాలకు వెళ్ళి తిరిగి రాలేదని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పల్లెపోగు వీరస్వామి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు చీరాల డి.ఎస్.పి. ఆధ్వర్యంలో, అద్దంకి సి.ఐ. సుబ్బరాజు తక్షణమే ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అద్దంకి, ఒంగోలు, చిలకలూరిపేట, మార్టూరు, మేదరమెట్ల పరిసర ప్రాంతాల్లో విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు బృందాలు సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించడంతో పాటు, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద సమగ్ర విచారణ నిర్వహించారు. వేగవంతమైన చర్యలతో, చివరికి మేదరమెట్ల బస్ స్టాండ్ వద్ద బాలురను సురక్షితంగా గుర్తించినట్లు సి ఐ సుబ్బరాజు తెలిపారు. బాలురు మద్యపానం చేసినట్లు గమనించగా, తల్లిదండ్రుల మందలింపుతో హాస్టల్ విడిచి వెళ్లినట్లు తేలింది. అద్దంకి పోలీసులు అత్యంత సమర్థవంతంగా చర్యలు చేపట్టి 24 గంటల్లోనే బాలురను గుర్తించి రెవిన్యూ, సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. వేగవంతమైన, సమర్థవంతమైన గాలింపు చర్యలను ప్రశంసిస్తూ, అద్దంకి పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్.పి అభినందించారు.

## దేవాలయాల్లో సామూహిక హారతులు నిర్వహించాలి



నగరం, మేజర్‌న్యూస్: కార్తీక మాసంలో దీపారాధనలు, దీపోత్సవాలు నిర్వహించటంతో పుణ్యం లభిస్తుందని, దీపం జ్యోతి పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దేవాలయాల్లో దీపోత్సవాలు నిర్వహించాలని, హిందూ ధర్మ రక్షణకు కుల మతాలకు అతీతంగా పాటుపడాలని జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మండల సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీగిరిపురంలో వేంచేసిన శ్రీ వేంక టేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అన్ని దేవాలయాల్లో ఈ నెల 5న కార్తీక పౌర్ణమి సామూహిక హారతులు, 8న సత్యంగం, 15న ఏకాదశి నగర సంకీర్తనల తోపాటు ఈ నెల 7వ తేదీన వాల్మీకి జయంతి, పౌర్ణమి కార్యక్రమాలు దేవాలయాల్లో నిర్వహిస్తూ సామూహిక హారతులు, నగర సంకీర్తనలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ రేపల్లె సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, కన్వీనర్ యార్లగడ్డ చింతయ్య, కుప్పాల వెంకటాద్రి, క్రాప రవికుమార్, జంగం శ్యాంప్రసాద్, యడవల్లి శివనాగమల్లేశ్వరరావు, అద్దేపల్లి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలపై కూటమి కుట్ర మానుకోవాలి



రేపల్లె మేజర్‌న్యూస్: వైఎస్సార్ పార్టీ బీసీ నాయకుల పై కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను మానుకోవాలని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ అతను సోదరుడు రామును కూడా అక్రమ అరెస్టు చేసి కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతుందని గతంలో అగ్రిగోల్డ్ భూములు వివాదంలో జోగి రమేష్ కుమారు ని జైలుకు పంపి కూటమి ప్రభుత్వం ఆనందం పొందిందని మరల ఇప్పుడు కల్తీ మద్యం కేసులో జైలుకు పంపాలని చూడటం బీసీలపై కక్ష సాధింపు చర్యలేనని ఆయన విమర్శించారు కాశి బుగ్గ సంఘటనను రాష్ట్ర ప్రజలు మరిచిపోవాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కావా లనే దురుద్దేశంతో మాజీ మంత్రిని విచా రణ పేరుతో అరెస్టు చేయటానికి తీసుకెళ్లడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. దేవాలయాలకు వెళ్లి భక్తులు మృతి చెందుతున్న ప్రభు త్వం కనీసం దేవాలయాల వద్ద వస తులు ఏర్పాటు చేయకుండా ప్రజల ప్రాణాలతో చెల గాటం ఆడుతుందని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి బీసీ సామాజిక వర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కల్తీ మద్యం కేసును సిబిఐ కి అప్పగించి సమగ్ర విచారణ జరిపించాలని జోగి రమేష్ సుప్రీం కోర్టును ఆశ్రయించారని కావా లనే దురుద్దేశ తోనే మాజీ మంత్రి ని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్యని మదన్ ఆవేదన వ్యక్తం చేశారు.



## మత్స్యకారులకు బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మత్స్యకారుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని టిడిపి సీనియర్ నాయకులు కూచిపూడి మోహన్ రావు, మోర్ల రాంప్రసాద్ తెలియజేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో అడవుల దీవిలో పునరావాస కేంద్రాలలో తన దాచుకున్న మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిన 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వారి సోదరులు శివప్రసాద్ ఆదేశాలతో ఆదివారం మత్స్యకార కుటుంబాలకి నాయకులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు మత్స్యకారులు వేట నిషేధ సమయంలో 20000 భృతి ప్రకటించిన ప్రకారమే మాట తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కైతేపల్లి శ్రీనివాసరావు,సురగాని నాగార్జున, వీఆర్వో సుధాకర్, డీలర్ నాయకులు పాల్గొన్నారు.



## 90 మందికి ఉచిత బిపి, షుగర్ వైద్య పరీక్షలు

కర్లపాలెం,మేజర్ న్యూస్.ఆకుకూరలు తీసుకొంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేసినట్లయితే బిపి షుగర్ అదుపులో ఉంటుందని ప్రముఖ వైద్యులు చల్లా రామ్మోహన్ రావు అన్నారు.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో పేరలి నరసయ్య తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంతెన సత్యనారాయణ రాజు సహకారంతో ఉచిత బిపి షుగర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చల్లా రామ్మోహన్ రావు పాల్గొని 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. శిబిరంకు వచ్చిన వారందరికీ అన్న ప్రసాదను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు, పెనుమెత్స బాపిరాజు,అరె వెంకటేశ్వర్లు,కాటూరి బాజి,మామిడాల సాంబశివరావు, శీలం శ్రీనివాసరెడ్డి, సనకా శ్రీనివాసరావు, తవ్వా స్వామి,లక్ష్మీ సత్యవతి,పార్వతి,మణి, ప్రసన్న,లలితమ్మ తదితర సమితి సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం



## సంఘ సేవలను అభినందించిన చైర్మన్ పార్వతమ్మ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శనివారం ఒంగోలు వెళ్తూ గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆహ్వానం మేరకు గిద్దలూరులో ఆగి స్థానిక విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దత్తాచారిని కలిశారు. ఈ సందర్భంగా సంఘసభ్యులు చైర్మన్ కమ్మరి పార్వతమ్మను శాలువా, పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సంక్షేమం, సంఘ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహక పథకాలు, మహిళల ఆర్థికస్థిరత్వం వంటి అంశాలపై కులంకషంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాలు, రుణ సౌకర్యాలు, విద్యా ప్రోత్సాహకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. చైర్మన్‌ను కలిసిన వారిలో గిద్దలూరు విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు షరాబు దత్తాచారి, గౌరవాధ్యక్షులు దొడ్డోజు రంగాచారి, సంఘ సభ్యులు కమ్మరి కృష్ణమాచారి, షరాబు నరసింహ చారి, గూడలూరు శంకరాచారి, ప్రొద్దుటూరి సాయికుమార్ ఆచారి, బి.గురుస్వామి మొదలగువారు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో దోమల నివారణకు కిటికీలకు నెట్స్ ఏర్పాటు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని మద్దులూరు బీసీ హాస్టల్, సంతనూతలపాడులోని ఎస్సీ హాస్టల్ నందు విద్యార్థులు వ్యాధులు బారిన పడకుండా హాస్టల్ వార్డెన్స్ శ్రీనివాసరావు, రవిలు కిటికీలకు నెట్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా మస్కిటో బారిన విద్యార్థులు పడకుండా నెట్స్ ను కిటికీలకు బిగించారు. హాస్టల్ పరిసరాల్లో ముమ్మరంగా శానిటేషన్ ప్రక్రియను చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి ఈ సందర్భంగా విద్యార్థులను అన్ని విధాల వ్యాధులు నుండి సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని హాస్టల్ వార్డెన్స్‌కు ఆదేశాలిచ్చారు. ఇందులో భాగంగా మద్దులూరు బీసీ హాస్టల్, సంతనూతలపాలెం ఎస్సీ హాస్టల్ నందు ఆయా వార్డెన్స్ శ్రీనివాసరావు, రవిలు వెను వెంటనే కిటికీలకు నెట్స్ బిగింపచేశారు. అదేవిధంగా కాచి చల్లార్చిన 30 లీటర్ల నీటిని విద్యార్థులకు సిద్ధం చేశారు. దీనిపై ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంఈఓ. డి.వెంకా రెడ్డి ఆయా హాస్టల్స్‌ను పరిశీలించి స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి ఆదేశాలను పాటించిన వార్డెన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై విద్యార్థులు కూడా ఆనందోత్సవాలను వ్యక్తం చేస్తున్నారు. హాస్టల్స్‌లలో దోమలు రాకుండా మస్కిటో నెట్స్, వాటర్ ట్యాంకులు కోఆర్డినేషన్, హాస్టల్ పరిసరాలలో శానిటేషన్ ప్రక్రియను వార్డెన్స్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు తుఫాను వల్ల కురిసిన భారీవర్షాలకు ముఖ్యంగా సంతనూతలపాడు మండలంలో ప్రజలు ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి ఆధ్వర్యంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు, తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు తదితర శాఖల అధికారులు సిబ్బంది, ముఖ్యంగా గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, పోలీస్‌సిబ్బంది ముందస్తుగా ప్రత్యేక చర్యలు గైకొన్నారు. తుఫానుకు సంతనూతలపాడు మండలంలో స్పెషల్ ఆఫీసర్ పి.శ్రీహరి పర్యవేక్షణలో అధికారులు బృందం ప్రత్యేక చర్యలు గైకొన్నారు. దీనిపై అధికారులు బృందం, సిబ్బందికి మండలంలో పలువురు ప్రజలు, పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

# తుపాను సహాయక చర్యలు విస్తృతం చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు




ఒంగోలు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ మిగిల్చిన అపార నష్టాన్ని సకాలంలో అంచనా వేసి బాధితులందరికీ తక్షణ సాయం అందించడంతో పాటు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె.మాబు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల జిల్లా కకావికలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెల్లడించిన తుఫాన్ నష్టం వివరాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా కేవలం 25,685 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రత్తి, సజ్జ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, మిర్చి, మొక్కజొన్న, వేరుశనగ పంటలు కూడా నష్టాన్ని పోయాయని తెలిపారు. తీరప్రాంతాల్లో రొయ్యల చెరువులు, ఉప్పు కొటార్లు ముంపుకు గురయ్యాయని చెప్పారు. తరచూ ఒంగోలు నగరాన్ని ముంచెత్తుతున్న పోతురాజు కాలువ, నల్లవాగు ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పరచలన్నారు. నల్లవాగు ప్రారంభం నుంచి సముద్రంలో కలిసే వరకు తేటుపురం, గుండమాల ప్రాంతాల్లో నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించారని, రొయ్యల సాగు జరుగుతోందని మాబు ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జివి కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, ఎం. రమేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజయవంతంగా గాండ్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం



పొదిలి, మేజర్‌న్యూస్: గాండ్ల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక సాయి బాలాజీ కళ్యాణ మండపం ఆవరణలో పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణ రావు అధ్యక్షతన జరిగినది. సమావేశములో ముందుగా ఇటీవల మరణించిన వరికుంట్ల వెంకటేశ్వర్లుకు సంతాపం తెలియజేశారు. తదుపరి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 16వ తేదీన పట్టణంలోని గోశాలలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం,ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జరుగు ఆత్మీయ కార్తీక వనభోజన మహోత్సవ కార్యక్రమ ఏర్పాట్ల గురించి చర్చించారు. ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ గాండ్ల తెలికుల సామాజిక వర్గానికి కమ్యూనిటీ భవనం ఏర్పాటుకు స్థానిక మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, ప్రభుత్వం సహకరించాలని తెలియజేశారు. కార్యక్రమంలో చిట్టెం శెట్టి వెంకట సుబ్బారావు, శ్రీనివాసులు, శివయ్య, అఖిల్ సాయి, దుద్దు హరిప్రసాద్, దుద్దుశంకర్, ఆళ్ల చెరువు విక్రమార్క్, బూదాటి నిమ్మయ్య, నలబోలు కోటేశ్వరరావు, ముత్యాలపాటి లక్ష్మి, చాకిరాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## భైరవకోన సందర్శించిన సిఐ శ్రీనివాసరావు

### కార్తీకపౌర్ణమి ఏర్పాట్లపై పరిశీలన

సిఎస్‌పురం,మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనను ఆదివారం ఇటీవల పామూరు సిఐగా భాధ్యతలు చేపట్టిన మాకినేని శ్రీనివాసరావు సందర్శించి త్రిముఖ దుర్గభర్గులేశ్వరస్వామి కాలభైరవేశ్వరస్వామి నగరేశ్వరస్వామిలను సందర్శించి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సిఐ స్థానిక యస్ఐ వెంకటేశ్వర నాయక్, పలువురు నాయకులతో కలిసి స్థానిక జలపాతం వీక్షించి నీరు ఎక్కువగా వస్తున్నందున లోపలికి పంపించకుండా కేవలం కిందతొట్టిలో వరకు మాత్రమే భక్తులను పర్యాటకులను అనుమతించాలని దేవస్థానం సిబ్బందికి పోలీసు సిబ్బందికి సూచించారు. ఈసందర్భంగా 5వతేది బుధవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని దేవస్థానం సిబ్బందికి సూచించారు. అనంతరం బారికేడ్లు, వాహనాల నిలుపుదల, తదితర వసతులను పరిశీలించి తగుసూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, యస్ఐ వెంకటేశ్వరనాయక్, మండల టిడిపి నాయకులు పోకల మాల్యాద్రి, మన్నేపల్లి కార్తీక్, ఎస్.పి.నాయుడు, దేవస్థాన, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో కార్తీకవన భోజనాలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రామతీర్థం లోని బ్రాహ్మణ అన్నదానాసత్రం నందు ఆదివారం కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం నందు లలితాదేవి అమ్మవారికి సహస్ర నామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ మహిళా సోదరి మణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు గూడా రామమోహనరావు, చీమకుర్తి కమలామోహనరావు, గూడా కామేశ్వరరావు, చదలపాక, ప్రసాదరావు, వేమూరి సుబ్బ రామయ్య,రావపూడి సీతపాతిరావు, పరాంకుశం శ్రీనివాసమూర్తి, ఆలూరి మనోజ్‌శర్మ,మద్దాలి మాధవరావు,సముద్రాల ఆదిమూర్తి, యడవల్లి సుబ్రహ్మణ్యం చుండి శ్రీనివాసరావు, వీఆర్వో రాజ్యలక్ష్మి మరియు బ్రాహ్మణ సోదరులు, సో దర, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారకొండలో టిడిపి నాయకుల పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె గ్రామానికి సమీపంలోని నారకొండపై వెలసిన మహిమాన్వితమైన నారకొండ శ్రీధ్యానరాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు నాయకులు ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సమీపంలోని నాగముసీంద్రస్వామి పుట్టవద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గ్రంధి హేమసుందరం, రేనాటి వెంకటేశ్వర్లు, గ్యాస్ హరి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సంకువానిగుంటలో పారిశుద్ధ్య పనులు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం సంకువానికుంట గ్రామపంచాయతీలో సార్దైజేషన్ కార్యక్రమాన్ని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి పర్యవేక్షణలో చేయడం జరిగింది. ప్రతి ఇంటికి2 ట్యాంకర్లు ద్వారా మంచినీటి సరఫరా చేయటం జరిగిందని తెలియజేశారు. నూతనంగా నిర్మించుచున్న బ్రిడ్జికి రెండు వైపులా అప్రోచ్ తెగిపోయినందున, గత రెండు రోజులు నుండి పని ప్రారంభించారు. ఆదివారం సాయంత్రమునకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేసామని పంచాయితీరాజ్ ఏఈ తెలిపారు. మంచినీటి సరఫరాకు సంబంధించిన పైపులు తెగిపోయినందున ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణ కొత్త పైపు లైన్ వేయిస్తున్నామని తెలియజేశారు. రాబోవు రెండు రోజులలో ఒక జెసిబి సహాయంతో గ్రామం మొత్తం పూర్తిగా శానిటేషన్ చేయబడుతుందని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వంశీకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈఎన్ రాంకుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకట శేషమ్మ, ఆఫీస్ సిబ్బంది చైతన్య, తిరపతి, మురళి, ఉమా సాయి, 15 మంది క్లాప్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఆత్మీయ అభినందనీయ సన్మానంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎంబీర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( యుటిఎఫ్) గిద్దలూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందనీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ముందుగా ఇతర మండలాల నుండి గిద్దలూరు మండలానికి విచ్చేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ముందుగా స్వాగతం పలికారు. కొత్తగా ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాద్యాయ వృత్తి అనేది ఎంతో గొప్పది ఒక ఉపాధ్యాయుడు ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దేదుకు, సమాజంలో మంచి గుర్తింపు ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారు. విద్య అనేది ఎవరు దొంగలిచలేని తరిగిపోని గొప్ప సంపద అని దేశంలో అక్షరాస్యతను పెంచి మూఢనమ్మకాలు దూరం చేసి అభివృద్ధికి విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని మీ



వంతుగా ఇంకా ఎంతోమందిని ఉన్నంతగా తీర్చిదిద్దాలి అని కోరుకుంటున్నను అని తెలిపారు. అనంతరం ఉపాద్యాయులు అందరూ ఎమ్మెల్యేని శాలువా పులమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు కొత్తగా నియమిలైన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## హ్యాండ్ బాల్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 23, 24, 25 తేదీలలో ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని ఏఆర్‌సి, జి.వి.ఆర్ జూనియర్ కళాశాలలో ఆధ్వర్యంలో జరుగునున్న అంతర్ జిల్లాల హ్యాండ్ బార్ టోర్నమెంట్ 2025-26( అండర్ 19 బాయ్స్, గర్ల్స్ ) పోస్టర్‌ని మండలంలోని తూర్పునాయుడుపాలెం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగరాయకొండ కళా శాల ప్రిన్సిపాల్, పిఈటి టీచర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# హైవే రహదారి పక్కన శిథిలాలు వేస్తే సహించేది లేదు: ఎమ్మెల్యే ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి భద్రతను కాపాడటం మన అందరి బాధ్యత అని రహదారి అంచున శిథిలాలు వేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. హైవే రోడ్డుపై ఇళ్ల నిర్మాణాల నుంచి వచ్చిన శిథిలాలు, మట్టి, వ్యర్థాలను రహదారి పక్కన వేస్తున్న వారి వల్ల ప్రమాదాలు సంభవించే అవ

**శిథిలాలు వేసినవారి వివరాలు తెలిపిన వారికి రూ.10 వేలు బహుమతి**

కాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేసిన ఆయన జాతీయ రహదారి పక్కన శిథిలాలు వేసిన వారి వివరాలు లేదా ఫొటోలు, వీడియో సాక్ష్యాలు అందించిన వారికి రూ.10వేలు బహుమతి అం దజేస్తామని తెలిపారు. ప్రజలు ఈ సమాచారాన్ని వెం టనే పంపించాలని కోరుతూ, హైవే శుభ్రత, సురక్షిత ప్రయా ణం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే ఉగ్ర స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా సమా చారం తెలుసుకున్న మట్టి పోసిన వారు వెంటనే మట్టిని రహదారి పైనుండి తొలగించారు.



## నారాయణస్వామి సన్నిధిలో టిడిపి నేత వెంకటేశ్వర్లు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు పామూరు మండల ఇనిమెర్ల గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు కళ్యాణి దంపతులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు వెంకటేశ్వర్లు కళ్యాణి దంపతులను ఆశీర్వదించారు.

## విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ లోని అలగాయపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల వారి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణ మధ్య గ్రామ ప్రజలు, మహిళలు, పార్టీ నాయకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, విజయవంతమైన జీవితాన్ని గడపాలని, దేవుని ఆశీస్సులతో అభివృద్ధి ప థంలో నియోజకవర్గం మరింత ముందుకు సాగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ



అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, నేలటూరి ఆదాము, వెంకట్రామిరెడ్డి, వాయల శీను, జాలమ్మ, రాము, పోలిశెట్టి, బాలమురళి, కొల్లి వెంకటరమణయ్య, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అజారుద్దీన్‌ను కలిసిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కనిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మంత్రి హాజరుద్దీన్‌ను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ జెపి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రెండు రోజుల క్రితం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ ఇండియా క్రికెట్



కెప్టెన్ మంత్రి హాజరుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమాలలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకమని మంత్రి హాజరుద్దీన్ పేర్కొన్నారు. సామాజిక సేవల రంగంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.



## ఎమ్మెల్యే కొండయ్యకు గడియార స్థంభం ఫ్రెండ్స్ సన్మానం

చీరాల మేజర్ న్యూస్ మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలతో కుటుంబ సభ్యునిలా వారితో కలిపిపోయి నియోజకవర్గంలో సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించినందుకు చీరాల ఎమ్మెల్యే మాల కొండయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు లభించిన విషయం తెలిసిందే. తుఫాన్ సమయంలో ప్రజల పట్ల చూపిన అపారమైన సేవాభావాన్ని సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, గడి యారస్థంభం ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తపేట లోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కొండయ్యకు ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతలు, ప్రజా సేవల పట్ల ఎమ్మెల్యే చూపుతున్న కృషి అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆకిశె ట్టి పుల్లయ్య, సర్విశెట్టి సుబ్బరామయ్య, వడ్లమూడి ఆదినారాయణ, జంగిలి సుబ్రహ్మణ్యం, హెూటల్ నరసయ్య, జొన్నాదుల శ్రీనివాసరావు, రాజు, పులి నారాయణ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే కొండయ్యకు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.

## కనిగిరి టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా రెండోసారి ఎంపిక

మూరు, మేజర్‌న్యూస్: రాజకీయాల్లో క్రమశిక్షణ, కృషి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన నాయకుడు పందిటి హరీష్ మరోసారి తన సామర్థ్యాన్ని చాటుకున్నారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ఈ యువ టీడీపీ నాయకుడు రెండవసారి కనిగిరి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మళ్లీ



ఈ బాధ్యత దక్కడం నాకు గౌరవంతో పాటు ఒక పెద్ద బాధ్యత కూడా నాయకత్వం విశ్వాసానికి తగినట్లుగా నా శక్తి మేరకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆశీస్సులతో పదవి స్వీకరించిన హరీష్ ఉగ్రనరసింహారెడ్డి మార్గదర్శకత్వంలో టీడీపీ బలాన్ని మరింతగా పెంచి ప్రజల నమ్మకంగా మారుస్తాను అన్నారు.



## శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ పూజ మహెూత్సవంలో అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి తెప్పోత్సవం సందర్భంగా ఉభయదాత డాక్టర్ చెప్పలి కనకదుర్గ ఆహ్వానం మేరకు శ్రీ విష్ణు సహస్రనామ పూజా మహెూత్సవంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రామలింగేశ్వర స్వామిశతాబ్ది ఉత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ ఎన్ పి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి శతాబ్ది ఉత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయని ఆలయ సిబ్బంది తెలిపారు. శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయ ప్రాంగణం. ఈ ఉత్సవాలకు భక్తులు విరివిగా వచ్చేందుకు వీలుందని ఆలయ సిబ్బంది తెలిపారు.



# అందరి సహకారంతో ఎమ్మెల్యే కొండయ్యకు ఉత్తమ సేవా అవార్డు





చీరాల మేజర్ న్యూస్: చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావ సమయంలో చీరాల నియోజకవర్గంలో తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ సేవా అవార్డు అందుకున్నానని తెలిపారు. ఈ అవార్డుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అన్ని శాఖల అధికారులు, పార్టీ కేడర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో సమావేశమై గ్రామాలు, పట్టణాల్లో తుఫాన్ ప్రభావం వల్ల జరిగిన నష్టాలపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు,వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కాళహస్తి బోర్డు సభ్యురాలు రజని, చీరాల, వేట పాలెం మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, టిడిపి కేడర్ తదితరులు పాల్గొన్నారు.



## గుంటుపల్లి చందుకు విశ్వజనని సేవారత్న అవార్డు బహుకరణ

మార్టూరు, మేజర్‌న్యూస్: విశ్వ జనని ఫౌండేషన్ నరసరావుపేట వారు తమ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళానిలయంలో ఎంతో వైభవంగా వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ సినీరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా వృద్ధులకు అన్నదానం మహిళలకు జీవనోపాధి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ఫీజులు నోట్ బుక్స్ పంపిణీ వైద్య శిబిరాలు పేదలకు పలు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్టూరు అమ్మ ఆశ్రమం చేస్తున్న సేవలను గుర్తించి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందుకు విశ్వ జనని సేవారత్నం అవార్డును బహుకరించి సత్కరించారు అమ్మ ఆశ్రమం సేవలను గుర్తించి అవార్డు అందించిన ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అవార్డు అంద చేసిన సినీ నటులు పృథ్వి గౌతమ్ రాజు తదితరులకు ఆశ్రమం అధ్యక్షుడు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణ మండపంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మండలాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరై 80 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. మెగా డీఎస్సీ ద్వారా నూతన ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి, ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులను, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను, ఇటీవల జరిగిన బదిలీలల్లో ఇతర మండలాలకు వెళ్ళిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఇతర మండలాల నుంచి ఈ మండలానికి వచ్చిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో పవిత్రమైందని, ప్రతి ఉపాధ్యాయుడు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేస్తూ, సమాజంలో మంచి గుర్తింపు పొందుతున్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రామిరెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు మండల శాఖ 376 సభ్యత్వం చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం ప్రశంసనీయమని, ఈ కార్యక్రమానికి 300మంది ఉపాధ్యాయులు హాజరు కావడం అభినందనీయ మని, ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం సంఘం పని చేస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి,గౌరవాధ్యక్షులు రమణారెడ్డి, ట్రెజరర్ సుబ్బరాయుడు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సంఘ నాయకులు, గిద్దలూరు మండల సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి,మేజర్‌న్యూస్: శ్రీలక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో విశేషాలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో భక్తులు అలంకరింపజేశారు. దేవాలయాన్ని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింపజేశారు. బరిసికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టకోట హరీష్ ప్రతి ఆదివారం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మ వారిని వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప చేస్తుంటాడు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**– ఒంగోలుకు విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ బస్సు జాత –**




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు పేదలకు విద్యను దూరం చేసే విధముగా అవలంబిస్తున్న విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉంది అని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బందెల నజర్ జి పిలుపు. విద్యార్థుల సమస్యలపై విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీ కరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు జాత ఆదివారం ఒంగోలు నగరానికి విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ ధర్నాచౌక్ వద్ద ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సభలో నాసర్జీ మాట్లాడారు. ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు గుజ్జుల వలరాజు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు వారి విద్య పూర్తి చేసినప్పటికీ కాలేజీల వారు ఫీజు బకాయిలు ప్రభుత్వం నుండి రాలేదన్న కారణం చేత వారికి సర్టిఫికెట్స్ ఇవ్వని కారణంగా అనేక మంది ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు దూరమై నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతూ ఇంజినీరింగ్ వంటి అనేక ఉన్నత చదువులు చదివినప్పటికీ డెలివరీ బాయ్స్‌గా మిగిలిపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయి స్వామి, ప్రకాశం జిల్లా కార్యదర్శి రామాంజి జిల్లా నాయకులు ఇఫ్రాజ్, తహీద్, సురేష్, జీవన్, అభుజర్, తదితరులు పాల్గొన్నారు.

# రఘురామయ్య సేవలు అభినందనయం


**ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానంలో గొట్టిపాటి లక్ష్మీ దంపతులు**





దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారికి క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషిచేసిన కాకర్ల రఘురామయ్య సేవలో అభినందనీయమని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. కురిచేడు రోడ్డులోని పి.టి.యస్. కన్వెన్షన్ నందు ఆదివారం దర్శి మండల విద్యాశాఖ అధికారి 1 కాకర్ల రఘురామయ్య ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరై కాకర్ల రఘురామయ్య – రమణమ్మ దంపతులను శాలువాతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలను దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ దంపతులు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ గత 30 సం.లుగా ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా, దర్శి మండలం విద్యాశాఖాధికారిగా విశేష సేవలు అందించి గత నెల 31 తేదీన రిటైర్ అయి ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో నేను పాల్గొనటం చాలా సంతోషమని, కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని కోరారు. డాక్టర్ లక్ష్మీతో పాటు ఐఏఎస్ సత్యనారాయణ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, డి.జి.ఈ శ్రీనివాసరెడ్డి, జె.ఎ సర్వీస్ వి.ఎస్.సుబ్బారావు , ఆర్.జె.డి లింగేశ్వరరెడ్డి, ప్రకాశం డి.ఈ.ఓ ఎ.కిరణ్ కుమార్, దర్శి యం.ఈ.ఓ–2 రమాదేవి, ఐదు మండలాల యం.ఈ.ఓలు, ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షులుగా శేషు



దొనకొండ, మేజర్‌న్యూస్: దొనకొండ మండల తెలుగు యువత అధ్యక్షులుగా భూమనపల్లి గ్రామానికి చెందిన విప్పర్ల శేషుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లను ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపి పూలమాలలు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## క్రికెట్ వరల్డ్ కప్ సందర్భంగా బిగ్ డిజిటల్ ఎల్‌సిడి స్క్రీన్ ఏర్పాటు



దర్శి మేజర్ న్యూస్. భారత మహిళా క్రికెట్ టీం ఫైనల్‌కు చేరుకున్న సందర్భంగా ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఇండియా సౌత్ ఆఫ్రికామధ్య ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మహిళలలో క్రీడా స్ఫూర్తి ని పెంచేందుకు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు లైవ్ టెలికాస్ట్‌ను దర్శి నగర ప్రజలు వీక్షించేందుకు అనువుగా ఆదివారం దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు బిగ్ డిజిటల్ ఎల్.సి.డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ లైవ్ మ్యాచ్ ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి పట్టణం లోని ప్రజానీకం తో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎస్. ఐ మురళి , టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, పట్టణం లోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## 80 అడుగులకు విస్తరణ

**మొదటి పేజీ తరువాయి** నగరంలో పలు రోడ్లు అభివృద్ధి చేసేందుకు ఈపాటికే పలు చోట్ల పనులు ప్రారంభమయ్యాయి. ఇంకా పలు రోడ్లు అభివృద్ధి చేసేందుకు సోమవారం జరగనున్న కౌన్సిల్ అజెండాలో పెట్టారు. నగరంలోని కొత్తపట్నం బస్టాండ్‌తోపాటు పలు సర్కిల్స్‌ను అభివృద్ధి చేశారు. ఇంకా కొన్ని చోట్ల సర్కిల్స్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈక్రమంలో నగర అభివృద్ధిలో భాగంగా ట్రంకు రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం 100 అడుగులుగా విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలని ఎమ్మెల్యే నిర్ణయించారు. ఈ అంశాన్ని గతంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పెట్టి కౌన్సిల్ సభ్యుల ఆమోదం కూడా తీసుకున్నారు. ఈ విషయంపై భిన్నాభిప్రాయాలతో ట్రంకు రోడ్డులో ఉన్న పలువురు వ్యాపారులు కోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు ఒంగోలు నగరపాలకసంస్థకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్లాలని కోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో ట్రంకు రోడ్డులోని వ్యాపారులు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావును కలిసి తమ కష్టాలను చెప్పుకున్నారు. 100 అడుగుల మేర రోడ్డు విస్తరిస్తే తామంతా తీవ్రంగా నష్టపోతామని ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆవేదనను పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే వ్యాపారులతో పలు ధపాలుగా జరిగిన చర్చల ప్రకారం 80 అడుగులుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం నాటి కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని ఆమోదం కోసం పెట్టారు. కౌన్సిల్ ఆమోదం పొందితే ట్రంకు రోడ్డు విస్తరణ అంశం తుది దశకు చేరినట్లే. కౌన్సిల్ ఆమోదం తరువాత జెఎంబి చర్చి సెంటర్ నుంచి కీర్తి మెడికల్స్ వరకు ట్రంకు రోడ్డును 80 అడుగులుగా విస్తరించి అభివృద్ధి చేస్తారు. ట్రంకురోడ్డు ప్రస్తుతం జెఎంబి చర్చి సెంటర్ నుంచి కీర్తి మెడికల్స్ వరకు 45 నుంచి 49 అడుగులు మాత్రమే ఉంది. సోమవారం జరిగే కౌన్సిల్ అత్యవసర సమావేశానికి సంబంధించి 75 అంశాలతో అజెండాను రూపొందించగా ట్రంకురోడ్డు విస్తరణ అంశం కీలకం కానుంది. ఇంకా నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను కౌన్సిల్ ఆమోదం కోరుతూ అజెండాలో పొందుపరించారు.

## విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటా

**మొదటి పేజీ తరువాయి** పిలిచినా మేము అందుబాటులో ఉంటామని ఎమ్మెల్యే జనార్ధన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, జిల్లా అధ్యక్షులు పిఎస్.బాబు, ఏసిపి క్రైమ్ బ్రాంచ్ కిరణ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ రాచగండ్ల వెంకట్రావు, నగర అధ్యక్షులు బండారు మదన్, 33వ డివిజన్ అధ్యక్షులు నల్లూరు రవి, 37వ డివిజన్ అధ్యక్షులు మేడికొండ మోహన్‌రావు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు రావూరి లక్ష్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సానల విశ్వరూపచారి, ప్రధాన కార్యదర్శి నూతక్కి మల్లేశ్వరరావు, కోశాధికారి రంగనాయకులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ యద్దనపూడి శివప్రసాద్, కందుకూరి పూర్ణచంద్రరావు, కార్యవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంగీయులు రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం



సంతమాగులూరు మేజర్ న్యూస్: సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





# ఒంగోలు డివిజన్ ప్రభుత్వ ఖాజీగా మౌలానా ఆరిఫ్ నియామకం

### ఎమ్మెల్యే దామచర్లను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలుతో పాటు ఒంగోలు డివిజన్ పరిధిలో ముస్లిం సామాజిక వర్గానికి నిఖా జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒంగోలు నగరానికి చెందిన మౌలానా షేక్ ఆరిఫ్‌ను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఒంగోలు నగరంతో పాటు ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో ముస్లిం వివాహలు జరిపించేందుకు ఖాజీ (పురోహితులు)గా తనను సిఫార్సు చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావుని మౌలానా ఆరిఫ్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 10 సంవత్సరాలు ఖాజీగా విధులు నిర్వహించేందుకు తనను నియామకం చేసిందని మౌలానా ఆరిఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు షేక్ కఫిల్ భాష, పఠాన్ హనీఫ్ ఖాన్, తెదేపా నగర మైనారిటీ నాయకులు నాయకులు పఠాన్ నాయబ్, షేక్ మస్తాన్‌వలి, షేక్ అల్లాబక్షు, షేక్ సుల్తాన్, సయ్యద్ అల్లాబక్షు, పఠాన్, అహ్మద్ భాషా, షేక్ బాషా, ఖబరస్తాన్ కమిటీ కార్యదర్శి షేక్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం మా ఆస్తి - అమ్మకానికి కాదు

### గంగసాని హుస్సేన్‌రెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యం మా ఆస్తి అమ్మకానికి కాదు వైద్య విద్య పేద విద్యార్థుల హక్కు, దానిని కాపాడటమే వైఎస్‌ఆర్‌సీపీ ధ్యేయం అని వైఎస్‌ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.ఎన్.పురం పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ తీసుకొచ్చిన వైద్య విప్లవం దేశానికే ఆదర్శం అన్నారు. పేద విద్యార్థి కూడా వైద్యుడు కావొచ్చు అని నిరూపించిన నాయకత్వాన్ని ప్రజలు కాపాడతారు. వైద్య విద్యను మళ్లీ ధనికుల పాదానికి పరిమితం చేయాలనే కుట్రలను ప్రజలే తిప్పికొడతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, పోలు మోహన్ రెడ్డి, జక్కు సుబ్బారెడ్డి, మూలే కోటి రెడ్డి, పాలకొల్లు హరికృష్ణ రెడ్డి, గాజులపల్లి బాబు, కృష్ణా రెడ్డి, వేముల మాలకొండయ్య, మన్నెపల్లి ప్రతాప్, ఇల్లూరి రవీంద్రరెడ్డి, వేముల మధు, వేముల నారాయణ, గంధం ఇమ్మనియేలు, పాలకీర్తి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈల పాట ఆనందరావుకు అంతిమ వీడ్కోలు

### భౌతికకాయానికి కరణం బలరాం ఘన నివాళి




ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు రాయపాటి వరమ్మ భర్త రాయపాటి ఆనందరావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఘన నివాళులర్పించారు. ఆనందరావు కుమారుడు ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ అధ్యక్షుడు రాయపాటి జగదీష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను కరణం బలరాం కృష్ణమూర్తి ఓదార్చి ప్రగడ సానుభూతి తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, మండవ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ కొండపి ఇంచార్జి శ్రీపతి సతీష్, ప్రముఖ న్యాయవాది సిరిగిరి రంగారావు, తమ్మినేని మాధవి, టి.అరుణ, బేతపూడి రాజేశ్వరి తోపాటు పలు పాఠశాలల, కళాశాలల అధినేతలు ఉద్యోగ సంఘాల నాయకులు మీడియా మిత్రులు ఆనందరావు కు అంజలి ఘటించారు. కాగా ఈల పాట ఆనందరావుగా రాయపాటి ఆనందరావు ప్రజల మన్నలను పొందారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రీతం వర్షిత హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు వంకాల పాటి సాంబశివరావు కవితల కుమారుడు ప్రీతం 23 జన్మదిన పురస్కరించుకొని 100 మంది బాధితులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రీతమ్ వర్షిత హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు నిర్వాహకులు కొమ్మి రమణయ్య, రాజేశ్వరి ఆధ్వర్యంలో ఒంగోలు వాసవి అపార్ట్మెంట్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలో నిరాశ్రయులైన వంద మందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రీతమ్ వర్షితల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దాదాపు 23 ఏళ్లుగా ఒంగోలు నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కరోనా సమయంలోను తుఫాను సమయంలోను పేదలకు అండగా ఉండడం ఉన్నారు అన్నారు. ఎంతోమంది దివ్యాంగుల జంటలకు సొంత ఖర్చులతో వివాహాలు జరిపించి మానవత్వం చాటుకున్నారని పేర్కొన్నారు.ముమ్ముందు అనేక సేవా కార్యక్రమాలు ఈ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని ఆయన తెలిపారు. వరద బాధితులకు నిత్యవసర వస్తువుతో పాటు అల్పాహారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు శివాలయంలో అన్న అన్న సంతర్పణ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో సూర్య శ్రీదివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష, షహనాజ్, నూకతోటి శరత్ బాబు, మారెళ్ళ రాజేశ్వరి, వంకాయలపాటి సత్యవతి, అనంతలక్ష్మి, సునీత, ఉష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు యువతకు స్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాల బాటలో పయనిద్దామని డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గాంధీ నగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద ఎస్‌కె పీరు అధ్యక్షతన డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980 నవంబర్ 1,2,3 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు. అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు. నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు టీ. దాసు, కె. గురవయ్య, టి.సురేష్ జబ్బారు, నాయకులు ఎస్‌డి హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంలో కలపాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు నిరసన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల సందర్భంగా ఆనాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురాన్ని జిల్లాగా, అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రకటించారు. నెల్లూరు జిల్లా రాజకీయ నాయకులు కొందరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, రామాయపట్నం ఓడరేవుతోపాటు కొన్ని భారీ పరిశ్రమలు నియోజకవర్గ పరిధిలో ఉన్నందున



ప్రకాశం జిల్లాలోని యోజకవర్గాన్ని కలిపితే నెల్లూరు జిల్లాకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకుండా ఉండే విధంగా చాప కింద నీరు లాగా నెల్లూరు జిల్లా రాజకీయ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని, అవసరమైతే నియోజకవర్గ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రకాశం జిల్లాలో కలపకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులను నియోజకవర్గంలో అడుగుపెట్టనీయమని ఎంతటి ఉద్యమానికైనా వెన కడుగు వేసే ప్రసక్తే లేదని ఉద్యమ నేత శ్రీనివాసులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రజలు ఎన్నో ఆశలతో ప్రకాశం జిల్లాలో కలుపుతారని ఎదురు చూస్తుంటే నెల్లూరు జిల్లాకు సంబంధించిన కొందరు రాజకీయ నాయకులు కుట్ర పన్నుతున్నారని ఎట్టి పరిస్థితులలో నియోజకవర్గ ప్రజలు అంగీకరించే ప్రసక్తే లేదని అవసరమైతే ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, మాలలు ధరించిన భక్తులు నిరసన కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి సాక్షిగా నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. అద్దంకి మండలంలోని శంఖవరప్పాడు గ్రామం నందు మొంథా తుఫాన్ కారణంగా నీట మునిగి పాడైన మొక్కజొన్న పొలాలను ఆయన ఆదివారం పరిశీలించారు. అనంతరం నష్ట పోయిన రైతులతో మాట్లాడుతూ మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.



## ఆలయ నిర్మాణానికి సాయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్న శ్రీకృష్ణ ,రాధాదేవాలయానికి, కర్లపాలెంకు చెందిన మొహిద్దీన్ బేగ్ వారి తల్లిదండ్రుల పేరున గ్రామస్తులకి 10,000 సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్లపాలెం సర్పంచ్ నాని, ధమ్మనవారిపాలెం మాజీ సర్పంచ్ వరప్రసాద్ కర్లపాలెం ఉప సర్పంచ్ పఠాన్, మాజీ ఉప సర్పంచ్ అజీమ్ ఖాన్, తిమ్మరాజు సుబ్బారావు, పెరలి సుభాని, నాగరాజు, పెద గొల్లపాలెం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను విజయవంతం చేయాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలను ఘనంగా నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ పిలుపునిచ్చారు. స్థానిక సీతారామశాస్త్రి వైద్యశాలలో జన విజ్ఞాన వేదిక మార్కాపురం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తవా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లోనీ సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ సంబరాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మాజీ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.సీతారామశాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్సు పట్ల అభిరుచిని పెంచి, వారిని శాస్త్రీయ దృక్పథంతో ఉన్నత స్థాయిలో నిలబెట్టేలా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు యు. వెంకట్రావ్, జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, గుండాల ముక్తేశ్వరరావు, ఆర్.విప్లవ కుమార్, జె.శేఖర్, కె.ప్రభాకర్, వై.రమేష్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఇరిగేషన్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు ఇరిగేషన్ సెక్షన్ కార్యాలయం నందు కె డబ్ల్యూ డివిజన్ తెనాలి ఐ సి అసిస్టెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశము నందు నూతన కమిటీని ఎన్నుకున్నారు.తెనాలి డివిజన్ అధ్యక్షులుగా షేక్ బషీదావలి,జనరల్ సెక్రటరీగా కే లక్ష్మణరావు,జాయింట్ సెక్రటరీగా ఎం రాంబాబు, కోశాధికారిగా ఆర్ నాగమణి లను ఎన్నుకున్నారు.సర్కిల్ కమిటీ ఐసి అసిస్టెంట్స్ సమావేశము నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొనుట జరిగినది.అధ్యక్షులుగా ఎన్ పైడియ్య,సెక్రెటరీగా పీ ప్రకాష్,ట్రెజరర్ గా వి వెంకటేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సమావేశమునకు స్టేట్ జనరల్ సెక్రటరీ యూ కోటిలింగం,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ టి అప్పారావు,స్టేట్ జాయింట్ సెక్రెటరీ షేక్ మహమ్మద్ రఫీ,మరియు కేసి కేఈ కె డబ్ల్యూ అధ్యక్షులు మెంబర్లు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.




## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అఖిల భారత విద్యార్థి బస్సు యాత్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుండి అనంతపురం జిల్లా హిందూపురం వరకు జరిగే బస్సుయాత్ర ఆదివారం బాపట్ల జిల్లా పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద చేరుకుంది. సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికిన బాపట్ల జిల్లా సమితి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జి అధ్యక్షులు గుజ్జుల వలరాజు, ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగం కొండ తదితర రాష్ట్ర నాయకులు రాష్ట్రంలో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు నాగభూషణం, కుళ్లాయ స్వామి, బాపట్ల జిల్లా నాయకులు అక్కల పోలిరెడ్డి, తన్నీరు ర్యాన్, మను చక్రవర్తి, నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం వారు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈఓ శ్రీగిరిరాజ నరసింహబాబు మాట్లాడుతూ దేవస్థానం ఆవరణలో భక్తులకు మెరుగైన సేవలు అందించి వసతుల కల్పనకు ప్రత్యేకంగా దేవస్థానం లోపల కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా వచ్చుభక్తులకు ప్రతిసోమవారం భోజనవసతులు కల్పిస్తున్నట్లు మాలధారణస్వాములకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించడం జరిగిందని ఈఓ తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఇఓ నరసింహబాబు, ధర్మకర్త చినఆదినారాయణ, దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఎంపిటిసి ముడుమాల ఆర్.నారాయణరెడ్డి, మండల ప్రముఖ నాయకులు పాములపాటి నరసయ్య, మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పోకల మాల్యాద్రి, ఇండ్ల సత్యం, యస్.పీరయ్యానాయుడు, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## వైసిపి ఇంచార్జిని కలిసిన రైతు విభాగం కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి

అద్దంకి, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శిగా కొత్త పోలిరెడ్డి, రైతు విభాగం కార్యదర్శిగా ధూళిపాళ్ల నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ ను వారు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. వీరి వెంట బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ రైతు విభాగం అధ్యక్షుడు ఈదా శ్రీనివాస రెడ్డి, మరియు ఇతర నాయకులు ఉన్నారు.

## వరద బాధితులకు సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, కర్లపాలెం మండలం ఎంవి రాజు పాలెంలో ,మెంథా తుఫానుకు నీట మునిగిన బాధితులైన రెండు కుటుంబలవారికి ,10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు పెనుమెత్స శివాజీ రాజు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మంతెన నాగరాజు ఆట్ల శ్రీనివాసరెడ్డి, వేగిరాజు శ్రీనివాసరాజు,అక్కల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి పోటిలకు ఎంపికైన గొబ్బూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ ఫేడరేసన్ ఆధ్వర్యంలో ఒంగోలు జరిగిన బాలబాలికల హాకీ, మార్కాపురం డివిజిన్ స్థాయిలో జరిగిన చెస్ పోటిలలో పెద్దారవీడు మండలంలోని గొబ్బూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, విద్యార్థులు ప్రతిభ చూపారు. హాకి విభాగంలో రాష్ట్రస్థాయి ఎస్.వైష్ణవి చెస్‌లో జిల్లా స్థాయికి డి.జయ ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఖాసిం సాహెబ్ తెలిపారు. పాఠశాల విద్యార్థులును, ఫిజికల్ డైరెక్టర్ మంత్రు నాయక్, వ్యాయామోపాధ్యాయులు వెంకటేశ్వర్లుని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాసీం సాహెబ్, వెంకటస్వామి, చంద్ర, రమాదేవి, సుగుణలత, కృష్ణమాచారీ, రామ మోహన్, పద్మావతి, పాఠశాల చైర్మన్ బాలరాజు, గ్రామస్థులు పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జార్జి కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ఆగమన వేడుకలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, డిప్లొమా, ఐటిఐ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కళాశాల టెక్నికల్ అడ్వైజర్ మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేసారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ సాంకేతిక విద్య చదవడం పెద్ద సవాలు అయినప్పటికీ మన తలరాతలు మార్చే గొప్ప ఆయుధం విద్య అని ప్రతి ఒక్కరు గుర్తించాలని, చదువు అంటే కేవలం పుస్తకాలు మాత్రమే కాదని, గౌరవ మర్యాదలు నేర్చుకోవటం, సమాజం పట్ల బాధ్యత ను అలవరచుకోవటం, కష్టపడే నైజాన్ని పెంపొందించు కోవడం అని తెలియ చేసారు. కళాశాలలో కల్పించిన వసతులన్ని వినియోగించుకొని ఉన్నత






స్థానాలకు చేరుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పులివెందుల ఇంగ్లీష్ ప్రొఫెసర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మేడికొండ సాంబయ్య మాట్లాడుతూ ఏ విద్యార్థి అయిన మాస్టర్ ఆఫ్ ఆల్ థింగ్స్ కానవసరం లేదని కనీసం మాస్టర్ ఆఫ్ అటీస్ట్ వన్ థింగ్ కావాలన్నారు. విద్యార్థి ఏదో ఒక ఫీల్డ్ లో ఎక్సెల్ అవ్వగలిగితే విజయము సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.రాజ బాబు, డీన్ అకడమిక్ డా.ఎం.మస్తానయ్య, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, డైరెక్టర్ అడ్మిషన్స్ డాక్టర్ డానియల్, మెసేజ్ డే కోఆర్డినేటర్ విజయబాబు, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యా యులు పాల్గొన్నారు. ఎన్.సి.సీ గార్డ్ ఆఫ్ హానర్, విద్యార్థులు కనువరచిన నృత్యాలు కార్యక్రమాన్ని అలరించాయి.



## వైసిపి అధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రజా వైద్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడాని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని బాపట్ల జిల్లా వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి కర్రీ వెంకట కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మెడికల్ కళాశాలను ప్రవేటు పరం చేయడానికి చేస్తున్న చంద్రబాబు తీరును కూటమి ప్రభుత్వం తీరును నిలదీస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం డాక్టర్ ఈవూరు గణేష్ సారధ్యంలో రేపల్లె పట్టణ టౌన్ కన్వీనర్ కరేటి శేషగిరి రావు 23వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్.బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి అయిన కర్రీ వెంకట కృష్ణారెడ్డి నాయకత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇది సామాన్య ప్రజల ఆత్మగౌరవం అంశంగా పరిగణించిన జనం ఈ ఉద్యమానికి మద్దతు పలుకుతూ సంతకాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ తీరును నిలదీస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమట బాలాజీ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నిత్యావసర సరుకులు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 30 వ వార్డు దగ్గుమల్లి వారి పాలెం రేషన్ దుకాణం 23లో తుఫాన్ బాధిత కుటుంబాలకు బాపట్ల టిడిపి పార్లమెంట్ అధికారిని దగ్గుమల్లి రాని చేతుల మీదుగా 25 కేజీల బియ్యం పామాయిల్ పంచదార బంగాళదుంపలు బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత షిరిడి సాయి సమ్మేళనానికి ఆహ్వానం

కనిగిరి, మేజర్‌న్యూస్: రాజమండ్రి సమీపంలోని తాళ్లపూడి గ్రామంలో డిసెంబర్ 26,27 తేదీలలో నిర్వహించే అఖిల భారత షిరిడి సాయి బాబా భక్త సమ్మేళనానికి ఆదివారం కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులును ఆహ్వానం పలుకుతూ పత్రాలను నిర్వాహకులు అందజేశారు. ఈ సమ్మేళనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. కార్యక్రమంలో సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం జన్మదినం సందర్భంగా శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సాయి బాబా దేవస్థానం కార్యదర్శి గోపాలుని హరిహర



రావు, సాయి భక్త సమ్మేళనం నిర్వాహకులు కాశ్వరత్నాజిరావు, కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు, కార్యదర్శి బాలు ఓబులురెడ్డి, సద్గురు సాయి సేవాసమితి అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, కోశాధికారి ముచ్చర్ల ధర్మారావు, ఉపాధ్యక్షులు వీసీ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్‌లకు భాస్కరరావు సేవలు అభినందనీయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తం గా యూనియన్ బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులకు, యూనియన్ బ్యాంకులలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ లకు అల్ ఇండియా యూనియన్ బ్యాంకు పెన్షనర్ల అసోసియేషన్ చైర్మన్ మెండు మహేంద్ర భాస్కర్ రావు చేస్తున్న సేవలు అద్భుతం అని యూనియన్ బ్యాంకు మేనేజర్ సాగర్, సంగీత్ అన్నారు.ఖాజీపాలెం భాస్కర రావు స్వగృహంలో 78వ జన్మదిన వేడుకలలో పలు యూనియన్ బ్యాంకు శాఖల మేనేజర్ లు,సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని భాస్కర రావు కు 78 వ జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువలు, గజ మాలలతో ఘనంగా సన్మానించారు.నాయకులు దేవేందర్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రతిఒక్కరు భాస్కర్ రావు లా ప్రజా సేవ చేస్తే, మెరుగైన సమాజం ఏర్పడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ సంగీత్ కుమార్, సాగర్, వినోద్, జానకిరామ్, జగదీష్, మహేష్, కిషోర్, కృష్ణ మోహన్, సన్నీ, మధు, రాజు, మిత్రులు దేవేందర్ రాజు, చిన్న సత్తి రాజు, నరసింహ మూర్తి రాజు,వెంకట రామ రాజు, మెండు అవంతి, శ్రీనివాస్ , బసవపూర్ణమ్మ, వెంకటేశ్వర రావు, సాయి మహేంద్ర బాబు, ఆంజనేయ ప్రసాద్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సరుకులు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ఇటీవల కురిసిన మెంథా తుఫాను కారణంగా ఉపాధి కోల్పోయిన ఎస్టీ కుటుంబాలకు ఆదివారం తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని రావిఅంతవరం గ్రామంలో నివసిస్తున్న కుటుంబాలకు బియ్యం,కందిపప్పు,పంచదార, పామాయిల్,బంగాళదుంపలు,అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పెదలంక రాంబాబు, పంచాయతీ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు కులమతాలను అపాదించవద్దు: తాండ్ర



బాపట్ల మేజర్ న్యూస్ ప్రపంచ క్రికెట్ టోర్నమెంట్ సెమీ ఫైనల్స్ లో అద్భుతమైన క్రీడా ప్రావీణ్యతతో శతకం సాధించటమే కాకుండా భారతదేశ జట్టును ఫైనల్స్ కు చేర్చిన జేమీమా రోడ్రిగ్స్ తో పాటు మహిళా క్రికెట్ క్రీడాకారిణిలకు అందరికీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనికుల తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియ జేసిన రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. సందర్భంగా మాట్లాడుతూ, క్రీడలను వినోదాత్మకంగా ను మరియు దేశ గౌరవ మర్యాదలకు ఖ్యాతి కి సంబంధించిన విషయంగా మాత్రమే భావించాలి తప్పితే, క్రీడలకు, క్రీడాకారులకు కులాలను మతాలను ఆపాదించటం బాధాకరం అని తెలియ జేశారు. ముంబై స్టేడియం లో అద్భుతమైన క్రీడను ప్రదర్శించిన జెమీమా రోడ్రిగ్స్ తను నమ్ముకునే దైవాన్ని గుర్తు చేసుకోవటాన్ని కొంత మంది తప్పుపట్టడం సరికాదు అని, అలా క్రీడలకు క్రీడాకారులకు కూడా మతాల పరంగా చూసే విధానాన్ని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణ లో అన్ని మతాల కు చెందిన వారు సైన్యంలో చేరి దేశాన్ని కాపాడుతున్నట్లే, విభిన్న రకాల మతాలకు చెందిన క్రీడాకారులు కలిసి మైదానంలో పోరాడి భారతదేశానికి విజయాన్ని అందించటం ద్వారా దేశ ఖ్యాతిని పెంచుతారు అని పేర్కొన్నారు. జరగబోవు ఫైనల్స్ లో కూడా మహిళా క్రికెట్ క్రీడాకారిణిలు అద్భుతంగా ఆడి భారత దేశ మువ్వన్నెల జెండాను రెపరెప లాడించాలి అని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. అంతిమంగా ఎవరి మతాన్ని వారు గౌరవించుకుందాం, ఎవరి దేవుడిని వారు పూజించుకుందాం, అందరం కలిసి భారత రాజ్యాంగానికి కట్టుబడుతూ, దేశాభివృద్ధిలో భాగస్వాములమవుదాం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర పిలుపునిచ్చారు.




## సూర్యలంకకు భక్తులు, పర్యాటకులకు అనుమతి లేదు

బాపట్ల, మేజర్‌న్యూస్: సూర్యలంక, పాండురంగపురం సముద్ర తీరాలకు వచ్చే భక్తులను, పర్యాటకులను అనుమతించడం లేదని బాపట్ల డిఎస్పి రామాంజనేయులు తెలిపారు. ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం, మంగళవారం రెండు రోజులు పర్యాటకులకు బీచ్‌కి అనుమతి లేదని,వాతావరణం అనుకూలించక పోవడంతో సంబంధిత మత్స్యశాఖ,రెవెన్యూ శాఖ, ఆదేశాలతో ఇటువంటి నిర్ణయం తీసుకున్నామని సూర్యలంక సముద్ర తీరంకు ఎప్పుడు అనుమతిస్తామనేది వాతావరణంలో మార్పులు అనుకూలంగా వచ్చిన తర్వాత ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో సిఐ,ఎస్ఐ పాల్గొన్నారు.

## 5న గిరి ప్రదక్షిణను విజయవంతం చేయండి



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: ఈనెల 5వ తేదీన బుధవారం అనగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర కార్తీక శుద్ధ పౌర్ణమి ను పురస్కరించుకొని మన త్రిపురాంతకంలోని ప్రముఖ శైవ క్షేత్రము అయిన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానం కొండను కుమారగిరి(స్కంద గిరి) లేదా అరుణగిరి అని పిలుస్తారు. ప్రపంచంలో శ్రీ చక్రంపై నిర్మించిన ఏకైక శివాలయం అయినటువంటి మహిమాన్విత క్షేత్రమునకు గిరిప్రదక్షిణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమం గుడి తూర్పు వైపున గల మెట్ల దగ్గర నుంచి కార్యక్రమం ఉదయం 8:01ని!! గంటల నుంచి ప్రారంభమగును. కావున భక్త మహాశయులందరూ సాంప్రదాయమైన దుస్తులు ధరించి ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనగలరు. ఈ గిరి ప్రదక్షిణ అరుణాచలంలో మూడు సార్లు చేస్తే ఎంత ఫలి తమో ఈ స్కందగిరికి ఒకసారి చేస్తే అంత ఫలితం దక్కును. ఎందుకనగా లిఅరుణాచల శివలి , లిఅరుణాచల శివ,అరుణాచల శివలిఅరుణ శివలి అని మంత్రం. లిఈ అరుణ శివుడే మనలి లిత్రిపురాంతకేశ్వరుడులి .కావున భక్తులందరూ తప్పక పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందగలరు. ప్రతి మాసం పౌర్ణమినిపురస్కరించుకుని గిరిప్రదక్షిణ కార్యక్రమం జరుగును. కావున భక్తులు.ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు.

## ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని ఆనంద ఆశ్రమంలో కార్తీక శుద్ధ ద్వాదశి పురస్కరించుకొని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి పంచ సప్త దశోతర శతుశ్శత 417వ జయంతి మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి స్వామి వారికి క్షీరాభిషేకం పంచామృత అభిషేకాలు గణపతి పూజ వీరబ్రహ్మ అష్టోత్తర శతనామావలి సహస్రనామార్చనలు శ్రీ కాళికాంబ సప్తశతి పారాయణం చూర్ణిక స్తోత్రం పారాయణం చేసి మహా నైవేద్య సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు. చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త భైరవనంద స్వామి తీర్థప్రసాదలు అందజేయగా ఉభయ దాతలు దొనకొండ వాస్తవ్యులు బోరి గొర్ల ఉషా మురళి దంపతులు అన్నదానం చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం వద్దు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 ప్రభుత్వ మెడికల్ కళాశా లలను పిపిపి పేరుతో ప్రైవేట్ పరం చేయ టాన్ని వెంటనే విరమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పి.వి. రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను నిరసిస్తూ జరిగిన సభకు ప్రముఖ వైద్యులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి.వి. రమేష్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో వైద్యాన్ని వ్యాపారంగా మార్చారని, కార్పొరేట్ వైద్య వ్యయం ప్రజల్ని అప్పుల పాలు చేస్తుందని వివరిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్పటి నుండి నేటి వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపో వడం విచార కరమన్నారు.ప్రభుత్వ మెడి కల్ కళా శాలల కన్వీనర్ డా.ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ప్రపంచంలో అనేక దేశాలలో అమల్లో ఉన్న విధం గా విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగితేనే పేదలకు, బడుగు వర్గాలకు న్యాయం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వం 107, 108, జీవోల ద్వారా ప్రభుత్వ మెడికల్ సీట్లను అమ్ముకునే విధానం ప్రవేశ పెడితే నేటి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను నిసిగ్గుగా అమ్ముకుం టుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ గత 16 నెలలుగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ప్రభుత్వ ఆస్తులను, విలువైన భూములను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల కో కన్వీనర్ డా.వసుంధర కుర్ర, హైకోర్టు న్యాయవాది శ్రీదేవి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తవ్వ సురేష్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి క్రిష్ణ గౌడ్, జిల్లా నాయకులు అందె నాసరయ్య, ఎస్ కె కాసిం,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.సోమయ్య, దళిత, బిసి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.



## మహిళ క్రికెట్ జట్టు విజయం కోసం ప్రార్థనలు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మహిళా వరల్డ్ కప్ ఫైనల్లో భారత మహిళ క్రికెట్ జట్టు సౌతాఫ్రికా జట్టు పై విజయం సాధించాలని పుల్లలచెరువు మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు ఆధ్వర్యంలో చర్చ్, మసీదు, గుడిలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు.జట్టు విజయం కోసం భిన్న మతాలవారు ఒకే వేదికపై ప్రార్థనలు చేయడం విశేషంగా మారింది.ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ భారత మహిళా జట్టు కృషి, ప్రతిభ ప్రపంచానికి ఆదర్శం. వారందరూ దేశ గౌరవాన్ని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు హాజరై పూజల్లో పాల్గొని జట్టుకు మద్దతు తెలిపారు.

## మతి స్థిమితంలేని వ్యక్తి మహిళపై కత్తితో దాడి





కనిగిరి, మేజర్‌న్యూస్: ఇంటిలో పూజ చేసుకుంటున్న మహిళపై మతి స్థిమితం లేని యువకుడు కత్తితో దాడి చేసిన సంఘటన కనిగిరి పట్టణంలో ఆదివారం జరిగింది. ఎస్సై టి.శ్రీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి పట్టణం గార్లపేట రహదారిలో నివాసం ఉంటున్న రాచగుండ్ల సుబ్బులు, కొప్పరపు శివలు గతంలో ఎంఎస్సార్ రహదారిలో పండ్ల వ్యాపారం చేసేవారు. ఆదివారం శివ సుబ్బులు ఇంటికి వెళ్లి మా అమ్మ, నా కిడ్నీ, గుండె అమ్ముకుంటావా అంటూ ఒక్కసారిగా పూజ చేసుకుంటున్న ఆమెపై కత్తితో దాడి చేశాడు. భయంతో కేకలు వేసుకుంటూ బయటకు రాగా స్థానికులు యువకుడిని దేహశుద్ధి చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. మెడ, తలపై గాయాలు అయిన సుబ్బులును చికిత్స నిమిత్తం అంబులెన్సులో వైద్యశాలకు తరలించారు. మహిళపై కత్తితో దాడి చేసిన శివపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ తెలిపారు.




## సిఐని కలిసిన మండల టిడిపి నాయకులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పామూరు సర్కిల్ సిఐగా శనివారం భాధ్యతలు స్వీకరించిన మాకినేని శ్రీనివాసరావును ఆదివారం మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతలను సిఐకు టిడిపి నాయకులు వివరించి శాంతిభద్రతల పరిరక్షణకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, నాయకులు యన్.సి.మాలకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, శ్రీనివాసరాజు తదితరులు ఉన్నారు.

## రెండు బైకులు ఢీకొని గాయాలు




పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఎన్ హెచ్ 216 చెరుకుపల్లి నుండి బుద్ధం వెళుతున్న హీరో హోండా బైక్ నెంబర్ ఏపీ 07AY3196 పమిడి. రామరాజును అతనిని వెనుక నుంచి ఏపీ 40 CC1645 పల్సర్ అతను ఈమని హర్ష వెనుక నుంచి ఢీకొనడంతో తలకు గాయాలు అయినట్లు చందోలు ఎస్సై వెంకట శివకుమార్ తెలిపారు. ఇద్దరినీ బాపట్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సముద్ర స్నానాలపై రెండు రోజుల నిషేధం: ఆర్డీఓ



చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాన్ ప్రభావంతో చీరాల సముద్ర తీర ప్రాంతం తీవ్రంగా దెబ్బతిన్నదని దింతో వాడరేవు, రామాపురం ప్రధాన రహదారి దెబ్బతినటంతో రెండు రోజుల పాటు సముద్రం మూతపడింది కావున కార్తీక మాస సముద్ర స్నానాలకు వచ్చే భక్తులు, పర్యాటకులు ఎవరు కుడా తీరంకు రావద్దు అని ఆర్డీఓ చంద్రశేఖర్ అన్నారు.బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ల ఆదేశాల మేరకు చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, డీఎస్పీ మొయిన్, జిల్లా పంచాయతీ అధికారి మరియు ఫిషరీస్ ఏడి అధికారులు ఉమ్మడిగా చీరాల తీర ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించారు. సముద్రంలో మరియు తీర అంచున గుంటలు ఏర్పడటంతో పాటు సముద్ర ఒడ్డున ఉన్న రహదారి కోతకు గురైనట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గజ ఈతగాళ్ల ద్వారా కూడా పరిశీలన జరిపగా ప్రజల స్నానాలకు తీర ప్రాంతం అనుకూలంగా లేదని వారు తెలిపారన్నారు.దీంతో ఈ నెల 3 మరియు 4 తేదీల వరకు చీరాల మరియు వేటపాలెం సముద్ర తీర ప్రాంతాలలో ప్రజలు, సందర్శకులు ఎవరూ సముద్ర స్నానాలకు రావద్దని అధికారులు స్పష్టం చేశారు.పోలీసు విభాగం గస్తీ కొనసాగిస్తూ ఎవరినీ సముద్ర తీరానికి రానివ్వరని తెలిపారు. సాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాతే సముద్ర స్నానాలకు అనుమతి ఇవ్వబడుతుందని అధికారులు తెలియజేశారు.కావున కార్తీక మాస భక్తులు, సందర్శకులు అధికారుల సూచన పాటించి సహకరించాలని కోరారు.

## పట్టణంలో ట్రాఫిక్ పరిష్కారానికి మార్పులు




కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో నవంబర్ ఒకటో తారీకు నుండి ట్రాఫిక్ సమస్యకు ఇబ్బందులు లేకుండా కొన్ని మార్పులు చేసినట్లు ఎస్సై టి.శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ ఆదేశాల మేరకు సీఐ ఖాజావలి సూచనలతో దుకాణదారులతో సమావేశం నిర్వహించి లీగల గొంది లోనికి కందుకూరు రోడ్డు నుండి నో ఎంట్రీ, ఎమ్మెస్సార్ రోడ్డులోకి వైయస్సార్ రోడ్డు లోనికి నో ఎంట్రీగా సవరించినట్లు చెప్పారు. వాహనదారులు ఈ సవరణలు గుర్తించుకొని పై విధంగా ఏర్పరిచిన నో ఎంట్రీ రోడ్లలోకి వెళ్లకుండా పోలీసులకు సహకరించాలని లేనిచో అటువంటి వాహనదారులకు పోలీసు వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని, జరిమానా కూడా విధింపబడుతుందని తెలియజేశారు.



## పారిశుద్ధ్య సమస్యలపై అలసత్వం వద్దు

కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్య సమస్యలపై మున్సిపల్, సచివాలయ సిబ్బంది అలసత్వం వహించవద్దని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సూచించారు. పారిశుద్ధ్య సమస్యలపై స్థానికుల ఫిర్యాదు మేరకు కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ కాలువలను, ఖాళీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రజలు డ్రైనేజీ సమస్యలపై ఎప్పుడు ఫిర్యాదు చేసిన తక్షణం సిబ్బంది స్పందించాలని మున్సిపల్ చైర్మన్ ఆదేశించారు. పారిశుద్ధ్య సమస్యల పట్ల అలసత్వం వద్దన్నారు. అదేవిధంగా కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు షరీఫ్ ,అంజమ్మ ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సముద్ర స్నానాలకు బీచ్‌లకు వద్దు: సిఐ



రేపల్లె, మేజర్‌న్యూస్: సముద్ర స్నానాలు చేసే బీచ్‌లు ప్రమాదకరంగా మారాయని రేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ సురేష్ బాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూరల్ గ్రామాలలోని ప్రజలు దూర ప్రాంత ప్రజలు సముద్ర స్నానాలకు ప్రస్తుతం అవకాశం లేదని ఇటీవల వచ్చిన తుఫాన్ ప్రభావితం వలన సముద్రం కోతకు గురైందని తీరప్రాంతం నందు సముద్రం ప్రమాదకరముగా ఉన్నదని తెలిపారు. అందువలన కార్తీకమాసం సముద్రస్నాలకు అనుమతిం చబడదం లేదని తెలిపారు. కావునా ప్రజలు ఎవరు రేపల్లె రూరల్ సర్కిల్ పరిధిలోని నిజాంపట్నం, దిండి- పరిశావారిపాలెం, నక్షత్రనగర్ బీచ్ ల వద్దకు రావొద్దని పోలీస్ శాఖ తరపున రేపల్లె రూరల్ సర్కిల్ సి.ఐ ఆర్. సురేష్ బాబు తెలిపారు.

## నియోజకవర్గ టీడీపి అనుబంధ కమిటీ అధ్యక్షులు నియామకం

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షులు నియామకం జరిగినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసి సెల్ అధ్యక్షునిగా గంజికుంట శ్రీనివాసులు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షునిగా కుంచం జక్రయ్య, కల్చరల్ సెల్ అధ్యక్షునిగా షేక్ గయాజ్ బాషా, డాక్టర్ సెల్ అధ్యక్షునిగా సయ్యద్ ఇస్మాయేలు, ఐటీడీపి అధ్యక్షునిగా నల్లబోతుల నాగరాజు, లీగల్ సెల్ అధ్యక్షునిగా పాశం పిచ్చయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షునిగా షేక్ జంషీర్ అహ్మద్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బలసాని కోటయ్య, తెలుగు మహిళా అధ్యక్షురాలిగా కరాటపు స్వప్న, తెలుగు రైతు అధ్యక్షునిగా అక్కి శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షునిగా దొద్దా వెంకట సురేష్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షునిగా షేక్ అఫ్రోజ్, టిఎన్టియుసి అధ్యక్షునిగా షేక్ జాబర్, ట్రేడర్ సెల్ అధ్యక్షునిగా పందిటి హరీష్, వివిధ్న ప్రతిభావంతుల అధ్యక్షునిగా జలపాటి తిరుపతిలను నియమించారు.

## శుభకార్యక్రమంలో డాక్టర్ లలిత్‌సాగర్



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని ముష్టల గంగవ రంలో జరిగిన శుభ కార్యక్రమములో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన పున్నగిరి ఆదినారాయణ నారాయణమ్మ దంపతుల కుమార్తె బిందు శ్రావణి చౌదరి నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో డాక్టర్ లలిత్ సాగర్ పాల్గొన్నారు. చిన్నారి శ్రావణ చౌదరిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టాన్ని అంచనా వేయటంలో ప్రభుత్వం విఫలం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోమొంథా తుఫాన్ కు దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేయటంలో ప్రభుత్వం విఫలం అయిందని వైసిపి ఒంగోలు నియోజకవర్గ అధ్యక్షులు చుండూరు రవిబాబు అన్నారు. ఆదివారం మండలం లో ఈతముక్కల, గమండ్ల పాలెం, రంగాయపాలెం గ్రామాలలో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం మొత్తంగా వేలాది ఎకరాలు దెబ్బతిన్నాయని వాటిలో ప్రధానంగా వరి, చామదుంప, మిరప, గనసిగడ్డ, పూలు తోటలో తదితర పంటలు భారీగా నష్టపోయాయని తెలియజేశారు. గమండ్లపాలెంలో అప్పుడే వేసిన మిరప పంటలో పూర్తిగా దెబ్బతిన్నాయని లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారని తెలియజేశారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ధరల శ్రీకరణ బోర్డు లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గోపాల్, రాయపాటి అంకయ్య, నారపరెడ్డి, రెడ్డి, పటాన్ అజిర్, కోటిరెడ్డి, బ్రహ్మయ్య, పుల్లయ్య, బండారి వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, వెంకటనారాయణ, తాతా శ్రీను, నాంచార్లు, ముసలారెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుంటి గంగాభవాని అమ్మ వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి పొంగల్ పెట్టి నైవేద్యం సమర్పించి ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకు న్నారు. అమ్మవారి పూజారి బాలరాజు యాదవ్, పి. విజయలక్ష్మి అమ్మవారిని ప్రత్యే క అలంకరణ చేశారు. రికార్డ్ అసిస్టెంట్ ప్రసాదు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## కార్తీక సోమవారం సముద్ర స్నానాలు నిషేధం



పంగులూరు, మేజర్ న్యూస్: మంథా తుఫాన్ ప్రభావం వల్ల సముద్ర తీర ప్రాంతం తీవ్ర కోతకు గురయి, ప్రమాదకరంగా మారినందున సోమవారం తీరప్రాంతం నందు కార్తీక స్నానాలకు అనుమతి లేదని జె పంగులూరు ఎస్సై వినోద్‌బాబు అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీచ్‌లు మూసివేశారని, ప్రజలు ఎవరూ కూడా కార్తీక సోమవారం నాడు సముద్ర స్నానాలకు వెళ్ళకూడదు అని తెలిపారు. అన్ని బీచ్లు మూసి వేయబడినవి బీచ్ల వద్ద పోలీసు పహారా కూడా విధించారన్నారు. వాతావరణంలో మార్పులు, వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని జిల్లా పరిధిలో తీరాలకు పర్యాటకులను,భక్తులను అనుమతులు లేవని ఎస్సై వినోద్ బాబు తెలిపారు.

## క్రికెట్ వరల్డ్ కప్ సందర్భంగా బిగ్ డిజిటల్ ఎల్‌సిడి స్క్రీన్ ఏర్పాటు

దర్శి మేజర్ న్యూస్. భారత మహిళా క్రికెట్ టీం ఫైనల్‌కు చేరుకున్న సందర్భంగా ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్ ఇండియా సౌత్ ఆఫ్రికామధ్య ఫైనల్ మ్యాచ్ సందర్భంగా మహిళలలో క్రీడా స్ఫూర్తి ని పెంచేందుకు దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు లైవ్ టెలికాస్ట్‌ను దర్శి నగర ప్రజలు వీక్షించేందుకు అనువుగా ఆదివారం దర్శి పట్టణం, గడియార స్థంభం సెంటర్ నందు బిగ్ డిజిటల్ ఎల్.సి.డి స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఈ లైవ్ మ్యాచ్ ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణం లోని ప్రజానీకం తో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శి ఎస్. ఐ మురళి , టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, పట్టణం లోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ వంశీకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతి నెల మొదటి ఆదివారం వాకర్స్ ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆదివారం దేవుడు చెరువు డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో 187 మంది పేషెంట్లు పాల్గొని వారికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, హెచ్. బి, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఊపిరితిత్తుల సామర్థ్యపు పరీక్షలు సుమారు నాలుగువేల రూపాయల విలువగల ఈ పరీక్షలు ఉచితంగా చేసి మందులు కూడా ఉచి తంగా అందజేశారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అనుభవజ్ఞులైన వైద్యుల సమ క్షంలో అత్యున్నత వైద్య సేవలు అందిస్తున్నట్లు



తెలియజేశారు. ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ విభాగంలో నిష్ణాతులైన 5మంది డాక్టర్లు 24 గంటలు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. అలాగే గత 15సంవత్సరాల నుండి శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి గురువారం అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచితంగా ఓపితో పాటు బిపి, షుగర్, థైరాయిడ్, హెచ్‌బి, ఈసీజీ, యూరిక్ యాసిడ్, గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్ష, పాదాల నరాల స్పర్శ పరీక్ష, పల్స్ ఆక్సి మీటర్ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ప్రకాశం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో దేవుడు చెరువు డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొపోల్లు సుగుణాకర్, కోటేశ్వరమ్మ, బాలాజీ, సుధాకర్‌రెడ్డి, హైమ, శివ, తదితరులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం నందు ప్రముఖ ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి, ప్రముఖ జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు సానల ధీరజ్ బాబు, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొపోల్లు సౌమిత్ర పల్లవ్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జి క్యూటివ్‌లు గోపి, అనిల్, రజనీకాంత్, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యం మా ఆస్తి - అమ్మకానికి కాదు

### గంగసాని హుస్సేన్‌రెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యం మా ఆస్తి అమ్మకానికి కాదు వైద్య విద్య పేద విద్యార్థుల హక్కు, దానిని కాపాడటమే వైఎస్ఆర్‌సీపీ ధ్యేయం అని వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. పార్టి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సూచనలతో హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎల్. ఎన్. పురం పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ తీసుకొచ్చిన వైద్య విప్లవం దేశానికే ఆదర్శం అన్నారు. పేద విద్యార్థి కూడా వైద్యుడు కావొచ్చు అని నిరూపించిన నాయకత్వాన్ని ప్రజలు కాపాడతారు. వైద్య విద్యను మళ్లీ ధనికుల పాదానికి పరిమితం చేయాలనే కుట్రలను ప్రజలే తిప్పికొడతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయ భాస్కర్ రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, పోలు మోహన్ రెడ్డి, జక్కు సుబ్బారెడ్డి, మూలే కోటి రెడ్డి, పాలకొల్లు హరికృష్ణ రెడ్డి, గాజులపల్లి బాబు, కృష్ణా రెడ్డి, వేముల మాలకొండయ్య, మన్నెపల్లి ప్రతాప్, ఇల్లూరి రవీంద్రరెడ్డి, వేముల మధు, వేముల నారాయణ, గంధం ఇమ్మనియేలు, పాలకీర్తి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈల పాట ఆనందరావుకు అంతిమ వీడ్కోలు

### భౌతికకాయానికి కరణం బలరాం ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు రాయపాటి వరమ్మ భర్త రాయపాటి ఆనందరావు అనా రోగ్యంతో మృతి చెందారు. ఆయన పార్థివ దేహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి ఘన నివాళులర్పించారు. ఆనందరావు కుమారుడు ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ అధ్యక్షుడు రాయపాటి జగదీష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను కరణం బలరాం కృష్ణమూర్తి ఓదార్చి ప్రగడ సాను భూతి తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ, మండవ సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ కొండపి ఇంచార్జి శ్రీపతి సతీష్, ప్రముఖ న్యాయ వాది సిరిగిరి రంగారావు, తమ్మినేని మాధవి, టి.అరుణ, బేతపూడి రాజేశ్వరి తోపాటు పలు పాఠశాలల, కళాశాలల అధినేతలు ఉద్యోగ సంఘాల నాయ కులు మీడియా మిత్రులు ఆనందరావు కు అంజలి ఘటించారు. కాగా ఈల పాట ఆనందరావుగా రాయపాటి ఆనందరావు ప్రజల మన్ననలను పొందారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రీతం వర్షిత హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు వంకాల పాటి సాంబశివరావు కవితల కుమారుడు ప్రీతం 23 జన్మదిన పురస్కరించుకొని 100 మంది బాధితులకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రీతమ్ వర్షిత హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు నిర్వాహకులు కొమ్మి రమణయ్య, రాజేశ్వరి ఆధ్వర్యంలో ఒంగోలు వాసవి అపార్ట్మెంట్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలో నిరాశ్రయులైన వంద మందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ప్రీతమ్ వర్షితల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దాదాపు 23 ఏళ్లుగా ఒంగోలు నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కరోనా సమయంలోను తుఫాను సమయంలోను పేదలకు అండగా ఉండడం ఉన్నారు అన్నారు. ఎంతోమంది దివ్యాంగుల జంటలకు సొంత ఖర్చులతో వివాహాలు జరిపించి మానవత్వం చాటుకున్నారని పేర్కొన్నారు. మున్ముందు అనేక సేవా కార్యక్రమాలు ఈ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని ఆయన తెలిపారు. వరద బాధితులకు నిత్యవసర వస్తువుతో పాటు అల్పాహారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు శివాలయంలో అన్న అన్న సంతర్పణ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో సూర్య శ్రీదివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్ భాష, షహనాజ్, నూకతోటి శరత్ బాబు, మారెళ్ళ రాజేశ్వరి, వంకాయలపాటి సత్యవతి, అనంతలక్ష్మి, సునీత, ఉష, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వాతంత్ర సమరయోధులు యువత కు స్ఫూర్తి ప్రదాతలు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి అమరుల త్యాగాల బాటలో పయనిద్దామని డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కొని గాంధీ నగర్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం వద్ద ఎస్‌కె పీరు అధ్యక్షతన డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడుతూ డివైఎఫ్ఐ 1980 నవంబర్ 1,2,3 తేదీల్లో పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామం నందు ఏర్పడింది అన్నారు. అందరికీ విద్యా అందరికీ ఉపాధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోరాడుతున్నది అన్నారు. నాటి నుండి నేటి వరకు నిరుద్యగుల పక్షాన నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు టీ. దాసు, కె. గురవయ్య, టి.సురేష్ జబ్బారు, నాయకులు ఎస్‌డి హుసేన్ తదితరులు పాల్గొన్నారు.